




కళ్యాణమస్తు మెగా చెక్కును అందిస్తున్న అధికారులు

## 282 మందికి వైఎస్ఆర్ కళ్యాణమస్తు లబ్ధి

### డిఆర్‌డిఎ పీడీ నరసయ్య

**ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్**

సత్యసాయి జిల్లాలో వైఎస్ఆర్ కళ్యాణమస్తు, షాదీ తోఫా పథకం కింద 282 మందికి రూ.2.23 కోట్లు మంజూరు అయిందని డిఆర్‌డిఎ పీడీ నరసయ్య సాంఘిక సంక్షేమ శాఖ డిడి శివ రంగ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో అధికారులు 2.23 కోట్లు మెగా చెక్కును లబ్ధిదారులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ 22 అక్టోబర్ డిసెంబర్ త్రైమాసికానికి 282 మందికి మంజూరు అయిందన్నారు. మూడు నెలలకు ఒకసారి కళ్యాణమస్తు, షాదీ తోఫ లబ్ధిదారులను ఎంపిక చేసి నగదు పంపిణీ చేస్తామన్నారు. నూతన వధూవరులు వివాహమైన 30 రోజుల్లోపు స్థానిక గ్రామ వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు లక్ష రూపాయలు, ఎస్సీ ఎస్టీ కులాంతర వివాహాలకు 1.20 లక్షలు బీసీలకు 50 వేలు, కులంతర వివాహాలకైతే 75 వేలు, మైనార్టీలకు లక్ష రూపాయలు, వికలాంగులకు 1.50 లక్షలు, గుర్తింపు కలిగిన భవన నిర్మాణ కార్మికుల వివాహాలకు రూ.40 వేలు ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌డబ్ల్యూ అధికారి శ్రీరాములు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# వేడెక్కుతున్న రాజకీయాలు



**ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి**

రాయలసీమ పశ్చిమ నియోజవర్గం పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గానికి ఎన్నికల ప్రక్రియ ప్రారంభం అవనుండటంతో రాజకీయ వేడి మొదలైంది. ప్రధాన అభ్యర్థులందరూ రంగంలోకి దిగేందుకు సిద్ధమయ్యారు. పట్టభద్రుల నియోజకవర్గానికి ప్రధానంగా త్రిముఖపోరు ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత ఎన్నికల్లోనూ ఈ నియోజకవర్గానికి త్రిముఖపోరే నడిచింది. ఈ నియోజకవర్గం పరిదిలో ముందు నుంచి అదే రకమైన పోరు సాగుతూ వస్తోంది. వైసిపి, టిడిపితోపాటు, పిడిఎఫ్ అభ్యర్థుల మధ్య ముఖ్య పోటి ఉండనుంది. అంతకు మునుపు ఎన్నికల్లోనూ అప్పటి అధికార కాంగ్రెస్ పార్టీ, పిడిఎఫ్ అభ్యర్థి డాక్టర్ గేయానంద్ మధ్య పోటీ సాగింది. ఈ ఎన్నికలో డాక్టర్ గేయానంద్ విజయం సాధించారు. ఆ తరువాత గత ఎన్నికల్లో వైసిపి, టిడిపి, పిడిఎఫ్ మధ్యనే ప్రధాన పోటీ సాగింది. అయితే ఈ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి వెన్నపూస గోపాల్‌రెడ్డి విజయం సాధించారు. టిడిపి, పిడిఎఫ్ అభ్యర్థి డాక్టర్ గేయానంద్‌లు వరుస స్థానాల్లో నిలిచారు. ఇప్పుడు జరుగుతున్న ఈ ఎన్నికల్లోనూ అధికార వైసిపి, పిడిఎఫ్; టిడిపి అభ్యర్థు మధ్యనే పోటీ తీవ్రంగా ఉండే అవకాశముంది. అధికార వైసిపిలో వెన్నపూస గోపాల్‌రెడ్డి కాకుండా ఆయన కుమారుడు వెన్నపూస రవీంద్రరెడ్డి బరిలో నిలిచారు. పార్టీ కూడా ఆయన పేరు ఖరారు చేయడమే కాకుండా ఆయన్ను గెలపించాలని కోరుతూ రీజనల్ ఇన్‌ఛార్జీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జిల్లాలో నియోజకవర్గాల సమావేశాలు పెట్టారు. పిడిఎఫ్ అభ్యర్థిగా పోతుల నాగరాజు బరిలో నిలుస్తున్నారు. సామాజిక ఉద్యమాల్లో ముందు నుంచి పాల్గొంటున్న ఈయనకు పిడిఎఫ్ అభ్యర్థిగా ప్రకటించి వామపక్షాలు, ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాలు మద్దతు తెలుపుతున్నాయి. ఈయన విజయానికి కృషి చేయాలని నిర్ణయించారు తద్వారా అటు అధికార, ఇటు ప్రతిపక్ష పార్టీలకు ప్రత్యామ్నాయం ప్రజలు కోరుకుంటున్నారని చాటిచెప్పాలన్న కృతనిశ్చయంతోనున్నారు. ఇక టిడిపి కూడా ప్రభుత్వ వ్యతిరేకతపై నమ్మకం పెట్టుకుని రాంభూపాల్‌రెడ్డిని బరిలోకి దింపింది. ఓటర్ల నమోదు సమయంలోనూ ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ప్రధానంగా ఈ ముగ్గురి మధ్యనే త్రిముఖపోరు ఈ ఎన్నికల్లో జరిగే అవకాశాలున్నట్టు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

**ఉపాధ్యాయ స్థానంలోనూ పోటీ..**

ఉపాధ్యాయ నియోజకవర్గానికి చూసినప్పుడు ఇప్పుడున్న సిట్టింగ్ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి మరోమారు పిడిఎఫ్ ఎమ్మెల్సీగా బరిలో దిగుతున్నారు. ప్రజా సంఘాల మద్దతు ఈయనకు గతంలో లాగానే ఉంది. ఇతరులకు కత్తి నరసింహారెడ్డికున్న స్థాయిలో మద్దతు కనిపించడం లేదు. ప్రధాన పోటీలో ఆయనే ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆ మేరకు ఇప్పటికే ఉపాధ్యాయులు వారి మద్దతును బహిర్గత పరుస్తున్నారు.

- మండలి ఎన్నికలకు మొదలైన కసరత్తు
- ప్రధాన అభ్యర్థులు బరిలో దిగేందుకు సమాయత్తం
- అమల్లోకి ఎన్నికల నియమావళి

**అమల్లోకి ఎన్నికల నియమావళి : కలెక్టర్**



మండలి ఎన్నికలకు షెడ్యూల్ వెలువడటంతో ఎన్నికల నియామావళి అమల్లోకి వచ్చిందని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపింది. శుక్రవారం నాడు రెవెన్యూ భవనంలో నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్నికల నియమావళి గురించి తెలియజేశారు. 21 మంది నోడల్ అధికారులను నియమించినట్టు, వారికి అందజేసిన హ్యాండ్ బుక్‌ను స్పష్టంగా చదువుకుని దాన్ని అమలు చేయాలని సూచించారు. పోలింగ్, కౌంటింగ్ తదితర అంశాలపై సిబ్బందికి శిక్షణనివ్వాలని తెలిపారు. ఎన్నికల నియమావళి పక్కగా అమలు జరిగే విధంగా చూడాలని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ అప్పజెప్పిన పనులను తూచా తప్పకుండా అమలు చేయాలని ఆదేశించారు. పోలింగ్, కౌంటింగ్‌లకు విడివిడిగా శిక్షణనివ్వాలని సూచించారు.

## సోలార్ భూ పోరాటం కేసు కొట్టివేత



కేసు కొట్టివేత అనంతరం కోర్టు బయట విలేకరులతో మాట్లాడుతున్న నాయకులు

**ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్**

ఎన్‌పి కుంటలో రైతులకు పరిహారం ఇవ్వకుండా నిర్మిస్తున్న సోలార్ పవర్ పనులు ఆపాలని 2018లో సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమించినందుకు 23 మందిపై పెట్టిన కేసును కదిరి కోర్టు కొట్టివేసింది. శుక్రవారం ఈ కేసుపై కదిరి కోర్టు తీర్పు వెలువరించింది. ఈ కేసులో అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల సిపిఎం జిల్లా కార్యదర్శులు వి.రాంభూపాల్, ఎం.ఇంతియాజ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఓ.నల్లప్ప, జిల్లా నాయకులు కష్ణమూర్తి, సుబ్బిరెడ్డి, నరసింహ తదితరులు ఉన్నారు. రైతుల పక్షాన న్యాయం కోసం చేసిన పోరాటాన్ని జడ్జి పరిశీలించి సామాజిక దృక్పథంతో చేసిన పోరాటం కావున కేసును కొట్టి వేయడంపై సిపిఎం హర్షం వ్యక్తం చేసింది.

## కారు బోల్తా.. ఇద్దరు మృతి

**ప్రజాశక్తి-కనగానపల్లి**

మండలంలోని పర్వత దేవరపల్లి వద్ద అతివేగంగా వచ్చిన ఓ కారు శుక్రవారం అదుపు తప్పి బోల్తా పడటంతో తల్లీకొడుకు మృతిచెందారు. ఎస్ఐ హనుమంతురెడ్డి తెలిపిన వివరాల మేరకు... మడకశిరకు చెందిన తల్లీకొడుకులు చెన్నమ్మ (85), హనుమంతు (45) అనంతపురం బయలుదేరారు. తల్లికి ఆరోగ్యం సరిగా లేకపోవడంతో అనంతపురంలోని ఓ ఆసుపత్రిలో వైద్యం చేయించేందుకు కారులో వస్తుండగా పర్వతదేవరపల్లి వద్దకు రాగానే కారు అదుపు తప్పి ఎడమవైపు ఉన్న గోతిలోకి పల్టీ కొట్టింది. దీంతో ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. గమణించిన స్థానికులు హైవే పెట్రోలింగ్ పోలీసుల సహకారం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్‌లో తరలించారు. అయితే మార్గమధ్యంలో మృతిచెందినట్లు తెలిపారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. కాగా తల్లీకొడుకులు మృతిచెందడంతో బంధువుల రోదనలు మిన్నంటాయి.

**మృతుల్లో తల్లీకొడుకులు**



నుజ్జునుజ్జయిన కారు, మృతిచెందిన చెన్నమ్మ, హనుమంతు

## ప్రభుత్వ భూమిని పేదలకే పంపిణీ చేయాలి

**ఎపి రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు జంగాలపల్లి పెద్దన్న**

**ప్రజాశక్తి-ధర్మవరం టౌన్**

ప్రభుత్వ భూములను పేదలకే పంపిణీ చేయాలని ఎపి రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు జంగాలపల్లి పెద్దన్న డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గంలోని తాడిమర్రి మండలంలో పెద్దకోట్ల, దాడితోట పంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములను అదానీ కంపెనీలకు అప్పజెప్పడంలో ఆంతర్యమేంటో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు చె ప్పాల్సిన అవసరం ఉందన్నారు. తాడిమర్రి మండలం పెద్దకోట్ల గ్రామ పంచాయతీ పరిధిలోని 203 సర్వేనెంబరులో 204.85 ఎకరాల ప్రభుత్వ భూమి, దాడితోట పంచాయతీ పరిధిలో 221 సర్వే నెంబరులోని 202.77ఎకరాల భూమిని అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్‌కు 500 మెగావాట్ల పంప్ హైడ్రోర స్టోరేజ్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం దారుణమన్నారు. ఈ రెండు పంచాయతీల్లో వందల ఎకరాలు ప్రభుత్వ భూమి ఉంటే డివిజన్, మండల రెవెన్యూ అధికారులు పరిశీలించి భూపంపిణీలో పేదలకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఇప్పటికైన జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఉంటే గుర్తించి వెంటనే భూమిలేని పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎపి చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోలా రామాంజినేయులు, నాయకులు ఎస్‌హెచ్ బాషా, కదిరెప్ప, సూర్యనారాయణ పాల్గొన్నారు.



విలేఖరులతో మాట్లాడుతున్న రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు జంగాలపల్లి పెద్దన్న

**రాష్ట్ర ఆర్థిక పరిస్థితులపై...**

## శ్వేతపత్రం విడుదల చేయాలి

### యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వి.కోటేశ్వరప్ప

**ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్**

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు వేతనాలు, అరియర్స్ చెల్లింపులు జాప్యం జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థులపై శ్వేతపత్రం విడుదల చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వి.కోటేశ్వరప్ప, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు, లింగమయ్య, జిల్లా గౌరవాధ్యక్షులు రమణయ్యలు శుక్రవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ఉద్యోగులకు ఒకటిన్నర సంవత్సరాలుగా చెల్లించాల్సిన పిఎఫ్, ఏపిజిఎల్ఎస్ఐ, డిఏలు, సరండర్ లీవులు సహా అనేక అరియర్లు సుమారు రూ. 3 వేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం బకాయి పడిందన్నారు. వాటిని కనీసం కొంతమేరకైనా చెల్లింపు చేయకపోగా వేతనాలు సైతం ఒకటవ తేదీకి చెల్లించలేని పరిస్థితి నెలకొందన్నారు. నెలలో 10వ తేదీ వచ్చినా ఇప్పటి వరకు కేవలం 30 శాతం మందికి మాత్రమే వేతనాలు అందాయని, ఇంకా 70 శాతం మందికి వేతనాలు చెల్లింపు జరుగలేదన్నారు. ఫైనాన్స్ అధికారులు ప్రతి నెలా 5వ తేదీ నాటికి 90–95 శాతం ఉద్యోగులకు వేతనాలు చెల్లిస్తున్నామని ప్రకటిస్తున్నారని, దానిలో ఎంత మాత్రం వాస్తవం లేదని విమర్శించారు. ప్రతినెలా అందరికీ వేతనాలు చెల్లించిన తర్వాతనే ఉపాధ్యాయులకు చెల్లిస్తున్నారనే భావన సర్వత్రా నెలకొందన్నారు. దానికి తగ్గట్టుగానే ఈ నెల ఒక్క ఉపాధ్యాయునికి కూడా వేతనాలు అందలేదన్నారు. వేతనాలు ఆలస్యం వల్ల బ్యాంక్ రుణాలకు సంబంధించి ఇఎంఐలు చెల్లించలేకపోతున్నారని, దాని వలన అపరాధ రుసుంలు చెల్లించాల్సి రావడంతో పాటు, భవిష్యత్‌లో రుణాలు పొందలేని పరిస్థితి కూడా ఏర్పడుతుందన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పిఎఫ్, ఏపిజిఎల్ఎస్ఐ, డిఎ తదితర బకాయిలు జనవరి 15 నాటికి కొంతమేర చెల్లిస్తామని డిసెంబర్‌లో నిర్వహించిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో ఆర్థిక శాఖ అధికారులు ప్రకటించారని తెలిపారు. గడువు ముగిసి నెల రోజులు దాటినా దాని ఊసే ప్రస్తావించడం లేదని విమర్శించారు. మూడు రోజుల్లో డీఏ ప్రకటిస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్క డీఏ కూడా ప్రకటించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కావున ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు ఎప్పుడు ఇస్తారో ప్రకటించాలని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులపై శ్వేపత్రం విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు సరళ, జిల్లా కార్యదర్శి ప్రమీల, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు దేవేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకుల్లో కల్తీని నివారిస్తాం..

### జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వంశీకృష్ణారెడ్డి

**ప్రజాశక్తి-ధర్మవరం టౌన్**

రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ ఆదేశాల మేరకు పెట్రోల్ బంకుల్లో కల్తీని పూర్తిస్థాయిలో నివారించేందుకు కృషి చేస్తామని జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి వంశీకృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని పోతుకుంట రోడ్డులో ఉన్న లక్ష్మీషుయుల్స్ పెట్రోల్ బంక్‌లో ఏర్పాటు చేసిన చేసిన ఏపీ పెట్రోల్ బంక్ ఇన్స్పెక్షన్ మొబైల్‌ను ప్రారంభించారు. ఈ మొబైల్ యాపై శిక్షణ కోసం సత్యసాయి జిల్లాలోని రెవెన్యూ విభాగానికి చెందిన సిఎస్‌డిటిలకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఇటీవల జిల్లాలో కల్తీమయం ఎక్కువైందన్నారు. దీంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. ఇక నుండి జిల్లాలో ఆర్డీఓలు, తహశీల్దార్లు తప్పనిసరిగా పెట్రోల్ బంకులను ప్రతినెలా ఆకస్మిక తనిఖీ చేసి ఈ మొబైల్‌యాప్‌లో అన్ని వివరాలను పొందపరచనున్నట్లు తెలిపారు. ఏదైనా పెట్రోల్ బంకులో కల్తీ అని తేలితే అప్పటికప్పుడే ఆ మొబైల్ యాప్‌లో సమాచారాన్ని చేరవేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిబంధనల ప్రకారం ప్రజలకు అన్ని రకాల సేవలు అందిస్తామన్నారు. పెట్రోల్ బంకుల్లో అక్రమాలకు పాల్పడితే సెల్‌నెం.824747 50796కు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ సింధు, పెట్రోల్ బంకు యజమానని కీర్తిచౌదరి, మేనేజర్ రవి పాల్గొన్నారు.

## చదివిన కళాశాలను ఎప్పటికీ మరవొద్దు..

**ఫుడ్ టెక్నాలజీ రంగంలో ఉపాధి అవకాశాలు అపారం - జెఎన్‌టియు ఉపకులపతి ఆచార్య రంగజనార్ధన**

**ప్రజాశక్తి-అనంతపురం**

విద్యార్థుల ఉన్నతికి కారణమైన కళాశాల, పాఠశాలను, గురువులను ఎప్పటికీ గుర్తుంచుకోవాలని, వీలున్నప్పుడు ఆయా విద్యా సంస్థలను సందర్శించాలని జేఎన్టీయూ ఉపకులపతి ఆచార్య రంగజనార్ధన పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జేఎన్టీయూ అనుబంధ ఓటీపీఆర్ఐ కళాశాలలో ఫుడ్ టెక్నాలజీ, మేనేజ్‌మెంట్ నూతన విద్యార్థులకు స్వాగతం, 2021 విద్యా సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఓటీపీఆర్ఐ డైరెక్టర్ ఆచార్య బి.దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జేఎన్టీయూ ఉపకులపతి ఆచార్య రంగజనార్ధన, విశిష్ట అతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య సి.శశిధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫుడ్ టెక్నాలజీ రంగంలో ఉపాధి అవకాశాలు మెండుగా వున్నాయన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యను అందించి మన ఉన్నతికి కారణమైన విద్యాసంస్థలను, గురువులు మరవరాదన్నారు. ప్రస్తుతం కళాశాలలో చేరిన విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యశించి ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి కృషి చేయాలని కోరారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గోపీనాథ్, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.




కార్యక్రమంలో మాట్లాడుతున్న
జెఎన్‌టియు ఉపకులపతి రంగజనార్ధన

## కొడాలి నానీ... నోరు అదుపులో పెట్టుకో.. : టిడిపి

**ప్రజాశక్తి-ధర్మవరం టౌన్**

మాజీమంత్రి కొడాలి నాని.. నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హిందూపురం పార్లమెంట్ సోషియల్ మీడియా కో ఆర్డినేటర్ తోట వాసుదేవ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు తిరుమలేష్, ఇర్షాద్ హెచ్చరించారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రలో వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక కొడాలి నాని అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. అంతేగాకుండా పాదయాత్రను అడ్డుకునేందుకు వైసిపి నేతలు అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారన్నారు. దీన్ని బట్టి చూస్తుంటే పాదయాత్రతో వైసిపి నేతల గుండెల్లో వణుకు పుట్టిందని అర్థమవుతోందన్నారు. అదేవిధంగా కొడాలినాని అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కాగా అమరావతి రాజధానిపై ఎంపి విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి టిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు మందల సురేష్, నాయకులు బొగ్గు వినోద్, హరి, రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ధర్మవరం క్రీడాకారులు

**ప్రజాశక్తి-ధర్మవరం టౌన్**

రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ధర్మవరం క్రీడాకారులు ఎంపికైనట్లు దర్మాంబ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఆత్మీయ ట్రస్టు ఛైర్మన్ శెట్టి పిజయచంద్రారెడ్డి తెలిపారు. విజయవాడలోని సిద్ధార్థ కళాశాల క్రీడా మైదానంలో ఈనెల 11, 12, 13వ తేదీల్లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో ధర్మవరం క్రీడాకారులు తరుణ్, సల్మా, నిఖ్య పాల్గొననున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలోని బాస్కెట్‌బాల్ కోర్టులో ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు రామిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ శెట్టిపి జయచంద్రారెడ్డి, సెక్రటరీ వాయల్పాడు హిదాయతుల్లా, ఉపాధ్యక్షుడు నిమ్మచంద్ర, కోచ్ సంజయ్ పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులతో అసోసియేషన్ ప్రతినిధులు

## అనంత జెఎన్‌టియు బీటెక్ ఫలితాలు విడుదల

**అనంతపురం :** అనంతపురము జెఎన్‌టియు పరిధిలో నిర్వహించిన బి.టెక్ 4వ సంవత్సరం 1వ సెమిస్టర్ (ఆర్.19) రెగ్యులర్ ఫలితాలను శుక్రవారం విడుదల చేసినట్లు పరీక్షల విభాగం డైరెక్టర్ ఇ.కేశవరెడ్డి తెలిపారు. వీటితోపాటు బి.టెక్ 4వ సంవత్సరం 1వ సెమిస్టర్ (ఆర్.15) సప్లిమెంటరీ ఫలితాలు, ఎం.ఫార్మసీ 4వ సెమిస్టర్ (ఆర్.17) రెగ్యులర్, సప్లిమెంటరీ పరీక్ష పలితాలను విడుదల చేసినట్లు కంట్రోలర్ బి.చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. ఫలితాల కోసం వెబ్‌సైట్‌ను సంప్రదించాలని తెలిపారు.

## గ్రామీణ రోడ్ల నిర్మాణానికి రూ.21.60 కోట్లు మంజూరు

**రాయదుర్గం :** నియోజకవర్గం పరిధిలోని గ్రామీణ రహదారుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.21.60 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు విప్ కాపు రామచంద్రారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో ఉన్న వివిధ గ్రామీణ ప్రాంతాల్లో ప్రధాన రహదారులను అనుసంధానం చేస్తూ నూతన రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఇందుకు పంచాయతీరాజ్ విభాగం తరపున కొత్త రహదారుల నిర్మాణానికి జీవో 59 మేరకు సిఎం జగన్ ప్రత్యేక చొరవతో రూ.21.60 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. నిధులు మంజూరు చేయించడం పట్ల ముఖ్యమంత్రికి నియోజకవర్గ ప్రజల తరఫున అభినందనలు తెలిపారు.

## నాగభూషణకు న్యాయం చేయాలి

**ప్రజాశక్తి-రామగిరి**

మండల పరిధిలోని పేరూరు గ్రామంలో బడికి నాగభూషణంకు అధికారులు న్యాయం చేయాలని రాయలసీమ మహాబలిజ సంఘం పాములరాయి వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈమేరకు న్యాయవాది నాగిరెడ్డి ధ్వంసం చేసిన నాగభూషణం ఇంటిని బలిజసంఘం నాయకులు పరిశీలించి బాధితుడిని పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగిరెడ్డి మూడు సుమోలతోపాటు జెసిబితో వచ్చి మరణాయుధాలుతో భయభ్రాంతులకు గురి చేసి రాత్రికి రాత్రే ఇల్లు, సీసీ కెమెరాలను ధ్వంసం చేయడం బాధాకరమన్నారు. వెంటనే నాగిరెడ్డిపై చర్యలు తీసుకుని బాధితుడికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ మహాబలిజ సంఘం అధ్యక్షుడు పాములరాయి వెంకటేష్, పావురాల శేఖర్, శేషు, కోనేటి సాయిప్రసాద్, గుర్రం నాగభూషణం, ముత్యాలంపల్లి నారాయణప్ప, ముత్యాలు, కోళ్ల రామ్మూర్తి, ద్రోణాద్రి, బాలాజీ, ఆనంద్, గంగన్న, రాజా, రామన్న, రంగప్ప, పలువురు బలిజ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com



# చెడువ్యసనాల బారిన యువత



**ప్రజాశక్తి కదిరి అర్బన్**

కదిరి యువత ఎక్కువ శాతం చెడువ్యసనాల బారిన పడుతోంది. ఈ పరిస్థితుల్లో యువకుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. వెంటాడుతున్న నిరుద్యోగంతో యువత దారి తప్పుతోంది. జీవనోపాధి కోసం సుదూర ప్రాంతాలకు వెళుతున్న యువత చెడు వ్యసనాలకు, వ్యామోహానికి బానిసై ప్రాణాలు మీదకు తెచ్చుకొని కుటుంబ సభ్యులకు , కన్నవారికి కడుపుకోత మిగిలిస్తున్నాయి. కదిరి ప్రాంతంలో పరిశ్రమలు లేకపోవటంతో అరకొర చదువులు చదివిన వారు కొంతమంది వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. వ్యవసాయం లాభసాటిగా లేకపోవటంతో కుటుంబపోషణార్థం బెంగుళూరు, కేరళ తదితర ప్రాంతాలకు వెళుతున్నారు. అక్కడ వారి విద్యార్హతను బట్టి చిన్నచిన్న ఉద్యోగాలు చేస్తూ ఇక్కడి తమ కుటుంబాలను పోషిస్తున్నారు. కొత్త ప్రదేశాలలో ఏది మంచో, ఏది చెడో తెలియని నమ్మినవారే మోసం చేయడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాటికి కాలు చాపుకున్నకన్నవారిని కూడా వదిలేసి వారి కడుపు నింపడానికి ఇతర ప్రదేశాలకు వెళ్లడం తప్ప లేదంటున్నారు యువకులు. వారి పనిచేస్తున్న ప్రాంతాలకు కుటుంబ సభ్యులను వెంట తీసుకొని పోవాలంటే అద్దె చెల్లించలేని స్థోమత నెలకొంది. దీంతో భార్యా పిల్లలను ఇక్కడే వదిలేసి రెండు మూడు మాసాలకు ఒకసారి వస్తూ పోతుంటారు. స్థానిక నాయకులు తమ స్వార్థ రాజకీయాల కోసం ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేసి అనంతరం వాటిని విస్మరిస్తున్నారన్న విమర్శలు వినపడుతున్నాయి. పాలకులు పరిశ్రమలను ఏర్పాటు చేసి జీవనోపాధి చూపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కర్నాట, కేరళ, తమిళనాడు తదితర రాష్ట్రాల్లోకి వెళ్లి కరోనా కాలములో సొంత గ్రామాలకు వచ్చి అరాకొరగా వ్యవసాయం మీద ఆధారపడి, పంటలు సాగు చేస్తున్న తరుణంలో ఆర్థికంగా మరింత దెబ్బ తిన్నారు. ఈ నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల యువకులే కాకుండా పట్టణంలోని యువతలో అధికశాతం చెడు వ్యసనాలకు బానిసలు కావటం ఆందోళన కలిగిస్తోంది. వీటి నివారణకు అధికారులు, పాలకులు నడుం బిగించాల్సుంది. యువతలోని నైపుణ్యాలకు వెలికి తీసి వారి భవిష్యత్తును మార్చే బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

## ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలి



మురళీమోహన్‌కు జ్ఞాపికను అందజేస్తున్న దృశ్యం

**ప్రజాశక్తి - పరిగి**

విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకుని ఆ లక్ష్యసాధనకు పట్టుదలతో కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ ఫైర్ సర్వీస్ డైరెక్టర్ మురళీమోహన్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ గురుకుల ప్రతిభా పాఠశాల కొడిగెనహళ్లి పూర్వ విద్యార్థి (1986) అయిన ఆంధ్రప్రదేశ్ ఫైర్ సర్వీస్ డైరెక్టర్ మురళిమోహన్ శుక్రవారం స్థానిక గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా మురళీ మోహన్ మాట్లాడుతూ ఎపిఆర్ఎస్ పాఠశాలలో ఎంతోమంది పూర్వ విద్యార్థులు ఎంతో ఉన్నత శిఖరాలకు ఎదిగారన్నారు. ఇక్కడ విద్య నేర్చుకోవడమే వల్లే తన లాంటి వ్యక్తుల జీవితంలో ఉన్నత స్థానంలో ఉండగలిగారన్నారు. ఈ సందర్భంగా ఆయన ఈ పాఠశాలలో తాను చదివిన రోజులను గుర్తుకు తెచ్చుకున్నారు. పాఠశాలలోని పరిసరాలను, డిజిటల్ లైబ్రరీ, డైనింగ్ హాల్‌ను, లైబ్రరీ, తరగతి గదులను, డార్మిటరీస్ ను సందర్శించారు. పాఠశాలను అభివృద్ధి బాటలో నిలిపిన పూర్వ విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపల్‌కు ఆయన అభినందనలు తెలిపారు. అదేవిధంగా 10వ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. చక్కగా చదివి 10వ తరగతి పరీక్షలను బాగా రాయాలన్నారు. ఈసందర్భంగా మురళీ మోహన్ తో పాటు సత్య సాయి జిల్లా ఫైర్ ఆఫీసర్ శంకరప్రసాద్, స్టేషన్ ఫైర్ ఆఫీసర్‌తో పాటు హిందూపూర్ పాఠశాల పూర్వ విద్యార్థులు డాక్టర్ దినకర్, గవర్నమెంట్ హాస్పిటల డాక్టర్ అశ్వర్థ నారాయణ పాల్గొని పాఠశాల ఆవరణంలో మొక్కలను నాటారు.

## పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

**ప్రజాశక్తి -పెనుకొండ**

లేపాక్షి గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని పెనుకొండ డివిజన్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ వంశీకృష్ణకు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ లేపాక్షి గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు వేతనాలు పెంచకుండా ప్రపోజల్ పంపించకుండా అన్యాయం చేస్తోందన్నారు. యూనిఫాం, నూనె, సబ్బులు, గుర్తింపు కార్డులు తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వెంటనే వీరి సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బాబావలి , సిఐటియు నాయకులు తిప్పన్న, వజ్రం నాగప్ప, రవి నాయక్, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

### పరిగి వాసి కర్నాటకలో దారుణ హత్య

**పరిగి** : మండలంలోని శాసనకోటకు చెందిన శ్రీధర్(34) అనే వ్యక్తి కర్నాట రాష్ట్రం యలహంకలో దారణ హత్యకు గురైనట్లు పోలీసులు తెలిపారు. అందుకు సంబందించిన వివరాలు... శాసన కోటకు చెందిన శ్రీధర్ ఫిజియోథెరపిస్ట్ గా శిక్షణ పూర్తి చేసుకుని యాలహంకలో ఓ ప్రయివేటు ఆసుపత్రిల ప్రాక్టీస్ చేస్తున్నాడు. అయితే గత శనివారం నుండి ఆయన ఆచూకీ లేకపోవడంతో అతని కుటుంబసభ్యులు అక్కడి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో గురువారం కర్నాటకలోని నేలమంగల వద్ద మృతదేహాన్ని గుర్తించిన స్థానికుల సమాచారంతో శ్రీధర్ కుటుంబసభ్యులు అక్కడికి వెళ్లి ఆనవాళ్లను గుర్తుపట్టారు. మృతదేహం పూర్తిగా కాలిపోవడంతో డిఎన్ఎ పరీక్ష కొరకు శాంపిల్స్ పంపినట్లు పోలీసులు తెలిపారు. శ్రీధర్ ఆయన భార్యకు మూడేళ్ల క్రితమే విడాకులు తీసుకున్నట్లు తెలిసింది.



శ్రీధర్ (ఫైల్ ఫొటో)

### గీతామందిరంలో చోరీ

**ధర్మవరం టౌన్ :** పట్టణంలోని కొత్తపేటలో ఉన్న గీతామందిరంలో గురువారం రాత్రి గుర్తు తెలియని దుండగులు హుండీలోని నగదు చోరీ చేశారు. గీతామందిరం కమిటీ సభ్యులు తెలిపిన వివరాల మేరకు... రోజూలాగే శుక్రవారం ఉదయం పూజలు చేయడానికి అర్చకులు వెళ్లగా ఆలయ తలుపులు తెరచి ఉండటంతో గమణించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. గుర్తు తెలియని దుండగులు గీతామందిరం తలుపులు పగలకొట్టి లోపలికి ప్రవేశించి హుండీని ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. హుండీలో దాదాపు రూ.15 వేల నగదును ఉంటుందని తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

### కడుపునొప్పితో యువతి మృతి

**పుట్టపర్తి అర్బన్ :** పట్టణంలోని కోటవీధికి చెందిన జ్యోతి (27) అనే యువతి కడుపునొప్పితో మృతిచెందింది. జ్యోతికి శుక్రవారం కడుపునొప్పి రావడంతో ఆమె తల్లి శివమ్మతో పాటు బంధువులు ధర్మవరం ఆస్పత్రికి తీసుకెళ్లారు, అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందింది. జ్యోతి 10వ తరగతి వరకు చదువుకుందని ఆమె తండ్రి మూడేళ్ల క్రితమే అనారోగ్యంతో మృతిచెందాడని గ్రామస్తులు తెలిపారు. మృతురాలి తల్లి శివమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి తెలిపారు.

### పోలీస్ టూరిజం కేంద్రాన్ని పరిశీలించిన ఎస్పీ

**లేపాక్షి :** స్థానిక నంది విగ్రహం వద్ద పోలీసు శాఖ పరిధిలో నిర్మిస్తున్న పోలీస్ టూరిజం కేంద్రాన్ని ఎస్పీ రాహుల్‌దేవ్ సింగ్ శుక్రవారం పరిశీలించారు. యత్రికులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సహాయం చేయడానికి, యాత్రికులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూడటం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ యశ్వంత్, సిఐ వేణుగోపాల్, ఎస్ఐ మునీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



పోలీసు అధికారులతో మాట్లాడుతున్న ఎస్పీ

### సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

**పుట్టపర్తి రూరల్ :** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది కోరారు. సీజనల్ వ్యాధులు, పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాన్ని పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రశాంతి గ్రామ్‌లో శుక్రవారం నిర్వహించారు. గ్రామంలోని గర్భిణులు, బాలింతలు, గ్రామస్తులకు పౌష్టికాహార ప్రాధాన్యతను వివరించారు. గర్భిణులు క్రమం తప్పకుండా ఆసుపత్రిని సందర్శించి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా డ్రైడే పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నగేష్, ఆరోగ్య కార్యకర్త అమృత, ఆశా కార్యకర్త అనిత తదితరులు పాల్గొన్నారు.

### అదానీ ఆస్తులు జాతీయం చేయాలి

**ఓబుల దేవర చెరువు :** అదానీ ఆస్తులను జాతీయం చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా శుక్రవారం ఓడిచెరువులో సిపిఐ మండల కార్యదర్శి చలపతి ఆధ్వర్యంలో స్టేట్ బ్యాంకు ముందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంల సిపిఐ పుట్టపర్తి నియోజకవర్గ కార్యదర్శి ఆంజనేయులు, పూల శ్రీనివాసులు, గంగులప్ప, రవి, రమణ, రత్నబాయ్, లక్ష్మినరసు, దేవేంద్ర, అంజినప్ప తదితరులు పాల్గొన్నారు.

**లేపాక్షి :** కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా సిపిఐ నాయకులు స్థానిక పోస్టాఫీస్ వద్ద శుక్రవారం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నారాయణరెడ్డి, గౌతమ్ కుమార్, గోవిందప్ప, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఆలయ అభివృద్ధికి విరాళం

**నంబులపూలకుంట :** మండల పరిధిలోని గౌకన పల్లిలో గల సీతారామలక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి సిఇసి సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి ఆలయ అభివృద్ధికి తనవంతు విరాళం అందజేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన 50వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాబా ఫక్రుద్దీన్, శివారెడ్డి, రామచంద్రారెడ్డి, మల్లారెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, రాజారెడ్డి, మాజీ తహశీల్దార్ ఎల్ రెడ్డి, సుబ్బారెడ్డి, రాజారెడ్డి, లోకేష్, రమణారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, అల్లా బకష్, మహమ్మద్ అలీ, అంజన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అన్నదాన భవనం ప్రారంభం

**లేపాక్షి :** మండల కేంద్రం లో దుర్గా పాపానసేశ్వర ఆలయం పరిసరాలలో దాదాపు రైజ 60లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన అన్నదాన భవనాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆ భవనంలో రెండు రోజులు నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంల తెలంగాణ ఆర్టీసీ ఎమ్‌డి సజ్జనార్, మాజీ మంత్రి రఘువీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి గుండుమల తిప్పేస్వామి, మాజీ ఎంపీ నిమ్మల క్రిష్టప్ప, నాయకులు అబ్దుల్ ఘనీ, ఆనంద్ కుమార్, అన్నదాన కమిటీ సభ్యులు, గ్రామస్తులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

### వైభవంగా కల్యాణోత్సవం

**హిందూపురం :** పట్టణంలోని బాలాజీ నగర్‌లోని వెంకటరమణ స్వామి ఆలయ 19వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని కళ్యాణోత్సవాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రెసిడెంట్ పిఆర్ఆర్ సుబ్రహ్మణ్యం, ట్రెజరర్ ఎంఎస్ఎస్ ప్రసాద్, సెక్రటరీ ఎస్‌పి ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులు నామ్ రవిప్రకాష్, కలిపి వెంకటేష్, రాజా తదితరులు పాల్గొన్నారు.

## ఫేస్‌యాప్ విధానాన్నిఉపసంహరించుకోవాలి : సిఐటియు

**ప్రజాశక్తి -పెనుకొండ**

పారిశుధ్య కార్మికుల వేతనాలు, ఉద్యోగాలకు ఎసరు పెట్టే ఫేస్ యాప్ విధానాన్ని వెంటనే ఉప సంహరించుకోవాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు ఆమట్లాడుతూ పర్మినెంట్ సిబ్బందితోపాటు అవుట్‌సోర్సింగ్ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య ఇంజనీరింగ్ కార్మికుల రోజువారి పనికి సంబంధించిన హాజరు విధానంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొనస్తున్న మార్పులు ప్రమాదకరంగా ఉన్నాయన్నారు. కార్మికుల వేతనాలకే కాక వారి ఉద్యోగాలకు కూడా ప్రమాదం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వ నిర్ణయం కార్మికుల పాలిట శాపంగా మారిందన్నారు. ఈ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్, మండల నాయకులు వజ్రం నాగప్ప, రవి నాయక్, నగర పంచాయతీ కార్మికుల యూనియన్ నాయకులు రిక్షా నరసింహులు, చిన్న వెంకటేష్, తిప్పన్న, నరసింహులు, సూరి, చంద్ర, గంగరత్నమ్మ, నరసమ్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ పటిష్టతకు కృషి : ఎమ్మెల్సీ

**ప్రజాశక్తి-హిందూపురం**

వైసిపి నాయకులు, గృహసారధులు, సచివాలయాల కన్వీనర్లు, వాలెంటీర్లుకలసి పార్టీ ప్రతిష్టను మరింత పెంచాలని ఎమ్మెల్సీ ఇక్బాల్ పిలుపునిచ్చారు. పట్టణం లోని బెంగళూరు రోడ్డులో ఉన్న ఫంక్షన్ హాల్‌లో పురపాలక సంఘ వ్యాప్తంగా ఉన్నా 43 సచివాలయ పరిధిలని గృహసారధులు, సచివాల యాల కన్వీనర్లకు శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇక్బాల్ మాట్లాడుతు ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడాలన్నారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మాజీ సమన్వయకర్త కొండురు వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్‌చైర్మన్ జబివుల్లా, కౌన్సిలర్లు మారుతీరెడ్డి, జయరాములు, రోషన్, చిన్నమ్మ, ఆయూబ్, రహమత్ బి, సునీత వెంకటేష్ రెడ్డి, ముస్తక్, మల్లికార్జున, ఇతర కౌన్సిలర్లు, పార్టీ నాయకులు కో-ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



స్టిక్కర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ

## బాధితురాలికి న్యాయం చేయండి

**పరిగి :** మండలంలోని ఎర్రగుంట గ్రామానికి చెందిన వాటర్‌ఉమెన్ లక్ష్మినరసమ్మకు చెల్లించాల్సిన మూడేళ్ల వేతనాన్ని వెంటనే ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మినరసమ్మ భర్త 40 సంవత్సరాలుగా గ్రామంలో వాటర్‌మెన్‌గా పనిచేశాడన్నారు. ఆయన మృతి చెందిన అనంతరం ఆయన భార్య లక్ష్మినరసమ్మ వాటర్‌ఉమెన్‌గా పనిచేస్తోందన్నారు. మూడేళ్లుగా ఆమెకు వేతనం ఇవ్వలేదని అన్నారు. సంబంధిత అధికారులు గౌరవ వేతనం ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తూ తాము ఇచ్చేది లేదని అవసరమైతే గ్రామంలో ప్రతి ఇంటా వసూలు చేసుకోవాలని వ్యాఖ్యానించడం సబబుకాదన్నారు. ఆమెకు న్యాయం జరిగే వరకూ పోరాడుతామని హెచ్చరించారు. ఈ విషయంపై పంచాయతీ సెక్రెటరీ అరుణను వివరణ కోరగా ఆమె వాటర్ ఉమెన్ గా పనిచేయడం నిజమైనని చెప్పారు. అయితే ఆమెను పంచాయతీ కార్మికురాలుగా తీసుకొన్నట్లు రికార్డులు ఎక్కడ కార్యాలయంలో లేవని అన్నారు. మూడేళ్ల నుండి గ్రామంలోనే ఇంటింటి వద్ద డబ్బులు వసూలు చేసుకుంటూ ఉండేదన్నారు. కార్యాలయం నుండి ఏమాత్రం వేతన రూపంలో ఇవ్వలేమని అన్నారు.

## ప్రతి కూలీకి ఉపాధి కల్పించాలి

**ప్రజాశక్తి కదిరి టౌన్**

జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి కూలికి పని కల్పించాలని డ్వామా పీడీ రామాంజనేయులు సూచించారు. శుక్రవారం స్థానిక ద్వామా కార్యాలయంలో క్లస్టర్ లోని 10 మండలాల ఉపాధి సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి సమీపిస్తున్నందున పనులు లేక ఉపాధి కోసం బయట ప్రాంతాలకు వెళుతుంటారని అలా వెళ్లకుండా స్థానికంగా ఉపాధి కల్పించాలని చెప్పారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రిహానా బేగం, ప్లాంటేషన్ మేనేజర్ వెంకప్ప, ఇసి. హరిబాబు, ఎపిడి అసిస్టెంట్ రవిచంద్రా రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, ప్రతాప్ రెడ్డి, ఎపిఒలు, ఇసిలు, టిఎలు, సిఒలు తదితరులు పాల్గొన్నారు.

### క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి-హిందూపురం**

ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను ఎమ్మెల్సీ ఇక్బాల్ తన నివాసంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతు ఉర్దు టీచర్స్ అసోసియేషన్ ఉర్దూ భాషాభివృద్ధికి చేస్తున్న సేవలు హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ నాయకులు పఠాన్ ఇమ్రాన్, అన్సార్, రీయాజ్ తదితరులు పాల్గొన్నారు.

### పాల ధరలు పెంచిన అమూల్

**ప్రజాశక్తి కదిరి టౌన్**

రాష్ట్ర ప్రభుత్వం ది కైరా జిల్లా కోపరేటివ్ పాల ఉత్పత్తి దారుల సమితి (అముల్ డెయిరీ) ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జగనన్నపాల వెల్లువ ద్వారా పాడి రైతులకు పాల ధరలు పెంచింది. వరుసగా 4వ సారి ఈనెల 11 నుంచి పాల కొనుగోలు ధరలు పెంచుతున్నట్లు డెయిరీ ఇన్‌ఛార్జి ఉదయ్ కుమార్, బిఎంసియు తిరుమలేశ్వర్ రెడ్డి తెలిపారు.

### పోలీసులు ప్రజలతో మమేకమవ్వాలి

**బుక్కపట్నం :** పోలీసులు తమ విధి నిర్వహణలో ప్రజలతో మమేకమై సమస్యలు పరిష్కరించే దిశగా విధులు నిర్వర్తించాలని పుట్టపర్తి డీఎస్పీ యశ్వంత్ తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్లోని పలు రికార్డులను, పాత కేసులను, ఛార్జిషీట్లను పరిశీలించారు. అనంతరం గ్రామాలలో పరిస్థితి తెలుసుకొని పోలీసులకు పలు సూచనలు చేశారు. మద్యం, గంజాయి , మట్కా, పేకాట వంటి అసాంఘిక కార్యక్రమాలపై నిఘా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ జయనాయక్, ఎస్ఐ నరసింహుడు, ఎఎస్ఐ రమణ, పోలీసులు పాల్గొన్నారు.

### దేవాలయ కమిటీలో నాయీబ్రాహ్మణులకు చోటు హర్షణీయం

**పుట్టపర్తి అర్బన్ :** దేవాదాయ శాఖ పరిధిలో గల దేవాలయ కమిటీలలో నాయి బ్రాహ్మణులకు చోటు కల్పించడం గౌరవప్రదమైన పరిణామం అని నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు అన్నారు. శుక్రవారం స్థానిక సాయి ఆరామంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మాల్యవంతం మారుతి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శుభకార్యాలన్నింటికీ నాయి బ్రాహ్మణుల పాత్ర కీలకమన్నారు. చాలాకాలంగా తమ సంఘం కమిటీలలో చోటు కల్పించమని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కోరుతున్నామన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షనీయమన్నారు. ఈ సందర్భంగా సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆ సంఘం నాయకులు ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని కలిసి కమిటీ భవన నిర్మాణానికి తగిన స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కుమ్మేత రమేష్, రాజా, ప్రవీణ్ కుమార్, నాగరాజు, రమణ, చెన్నకృష్ణ, వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

### అంగన్వాడీ కేంద్ర భవనం ప్రారంభం

**మడకశిర రూరల్ :** మండల పరిధిలోని జిల్లెడు గుంట గ్రామంలో ఆర్డీటీ ఆధ్వర్యంలో రూ.14 లక్షలతో నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆర్డీటీ ప్రతినిధులు అంగన్వాడీ కేంద్ర భవనాన్ని ఐసిడిఎస్‌కు అప్పగించారు. ఈ సందర్భంగా ఆర్డీటీ ఆర్డీ మాట్లాడుతూ పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని తెలిపారు. ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సక్రమంగా పిల్లలు, బాలింతలు, గర్భిణులకు అందించాలన్నారు. పిల్లలకు నాణ్యమైన విద్యను నేర్పించాలన్నారు. ఆర్డీటీ అందించే సేవలను పేద ప్రజలు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ నాగమల్లేశ్వరి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ఎటిఎల్ నారాయణస్వామి, అంగన్వాడీ క్లస్టర్ సిబ్బంది పాల్గొన్నారు.

### పోలీసుల వైఖరి సరికాదు

**హిందూపురం :** ఆంధ్రప్రదేశ్‌లో పోలీసులు రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించాలని టిడిపి వాణిజ్య విభాగం నాయకులు పేర్కొన్నారు. రుండి రాకేష్ పై పోలీసుల చేయి చేసుకోవడాన్ని వారు ఖండించారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే బాలకృష్ణ నివాసం వద్ద టిడిపి వాణిజ్య విభాగం నాయకులు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. లోకేష్ పాదయాత్రకు వస్తున్న ఆదరణ చూసి వైసిపి ప్రభుత్వానికి భయం పట్టుకుని అక్రమ కేసులు పెడుతు భయభ్రాంతులకు గురి చేస్తోందని విమర్శించారు. ఆర్య వైశ్య నాయకులు రుండి రమేష్ పాదయాత్ర కోసం పోతుంటే కారణం లేకున్నా అతనిపై దాడి చేయడమే దీనికి నిదర్శనం అన్నారు. ఇలాంటి దాడులకు పాల్పడితే ఆర్యవైశ్యుల ఆగ్రహం చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షులు డిఇ. రమేష్ కుమార్, పార్లమెంట్ వాణిజ్య విభాగం పార్లమెంట్ అధ్యక్షులు జెపికె. రాము, కౌన్సిలర్లు రాఘవేంద్ర, సతీష్, రాష్ట్ర బిసి కార్యదర్శి అమర్నాథ్, రాష్ట్ర రైతు కార్యదర్శి నారాయణరెడ్డి, నాయకులు తిమ్మయ్య, భాస్కర్, దేశాయి మురళి, పార్లమెంట్ మహిళా కార్యదర్శి శ్రీదేవి, పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, అంగన్వాడీ రాష్ట్ర ఆర్గనైజర్ వెంకటలక్ష్మి, మైనార్టీ పట్టణ అధ్యక్షులు అజ్మతుల్లా, బీసీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు నబి రసూల్, కార్యదర్శులు రవీంద్ర నాయుడు, ప్రసాద్, అశోక్, వాణిజ్య భాగం పార్లమెంట్ నాయకులు కొట్నూర్ నాగభూషణ, అంజాద్, జయచంద్ర, చైతన్య కుమార్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో పాల్గొన్న నాయకులు

## లోకేష్ పాదయాత్రకు ప్రభుత్వం అడ్డంకులు



విలేకరుల సమావేశంలో పాల్గొన్న నాయకులు

**ప్రజాశక్తి - గోరంట్ల**

లోకేష్ పాదయాత్రకు ప్రజాదరణ పెరగడంతో దీన్ని ఓర్వలేక ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తోందని మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప విమర్శించారు ఈ సందర్భంగా పట్టణంలో సిటిసి థియేటర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అధోగతి చేస్తున్నారని విమర్శించారు. ఉద్యోగులకు సమయానికి వేతనాలు కూడా చెల్లించలేని పరిస్థితి నెలకొందన్నారు. అభివృద్ధిని గాలికి వదిలిన ప్రభుత్వం నారా లోకేష్ చేస్తున్న పాదయాత్ర అడ్డుకునేందుకు ఎన్నో కుటీల ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. వైసిపి ఎంపీలు 23 మంది ఉన్నా కేంద్రం నుండి రాష్ట్రానికి నిధులు తీసుకురావడంలో విఫలమయ్యారన్నారు. పాద యాత్రను అడ్డుకోవడానికి ప్రయత్నిస్తే రెట్టింపుతో ఉత్సాహంతో పాదయాత్ర కొనసాగుతుందన్నారు. ఇప్పటికైనా పాదయాత్రకు అడ్డంకులు సృష్టించకుండా యాత్ర సజావుగా జరిగే విధంగా ప్రభుత్వం సహకరించాలన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ కన్వీనర్ సుబ్రహ్మణ్యం, నాయకులు శ్రీధర్, నరేష్, శ్రీనివాసులు, రఘునాథ్ రెడ్డి, కిష్టప్ప, శ్రీనివాసులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## పేద విద్యార్థుల అభివృద్ధికి కృషి



బ్లూమూన్ శివశంకర్ దంపతులను సన్మానిస్తున్న సిబ్బంది

**ప్రజాశక్తి కదిరి టౌన్**

పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కషి చేస్తానని బ్లూమున్ విద్యాసంస్థల అధినేత శివశంకర్ పేర్కొన్నారు. కదిరి రూరల్ మండలం ఎర్రదొడ్డి గంగమ్మ సమీపంలోని బ్లూ మూన్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్రెషర్స్ డే వేడుకలను నిర్వహించారు. ఆటపాటలతో జూనియర్ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. విద్యాసంస్థల అధినేత ఎం శివ శంకర్ జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో శివశంకర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి పూర్తిస్థాయిలో అండగా ఉంటూ వారి ఎదుగుదలకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థుల్లో నైపుణ్యతను పెంచేందుకు కళాశాలలో శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని అందుకు తగిన ప్రణాళికలు రూపొందించామని చెప్పారు. తమ విద్యాసంస్థ లో చదివిన విద్యార్థులు వివిధ రంగాల్లో అద్భుతంగా రాణిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులు వారి తల్లిదండ్రుల కలలను సహకారం చేయాలని సూచించారు. విద్యాపరంగా ఏ సమస్య వచ్చిన తమను సంప్రదించాలని సూచించారు. అనంతరం విద్యాసంస్థల అధినేత ఎం.శివ శంకర్, సెక్రటరీ శ్రీదేవిని అధ్యాపకులు, విద్యార్థులు, ఘనంగా సత్కరించారు. అంతకు ముందు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాధాకృష్ణారెడ్డి, సీనియర్ ఆధ్యాపకులు చలపతి, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.